# నిగ్రహంతో అనుగ్రహం

మౌనప్రియ

అడల్ట్స్ ఓన్లీ కథ!

''నాకు వంట చెయ్యటం రాదు''

''ఇంకా?''

''గిన్నెలు తోమటం రాదు''

''ఇంకా?''

''బట్టలు ఉతకటం కూడా రాదు''

''ఇంకా?''


''చెప్పాలంటే చాలా పనులు రావు''

''రావంటే, నేర్చుకుంటే వస్తాయా? లేకపోతే నేర్చుకోకూడదూ అనుకుంటున్నావా''

''నేర్చుకుంటే వస్తాయి''

''గుడ్! నీకు రావన్నవన్నీ దగ్గరుండి మరి నేనే నేర్పిస్తాను సరేనా?''

''ఊఁ...''



''అయితే బయటికి వెళ్లి మన పెద్దవాళ్లకి పెళ్లికి మేం ఓకే అని చెపుదామా?''

''ఊఁ...'' అంది సిగ్గుగా జాహ్నవి.

''నీకు నిజంగా అసలు ఏమీ రావేమో అనుకున్నాగానీ సిగ్గుపడడం చాలాబాగా వచ్చే'' అన్నాడు శ్రీరామ్.

అతడి మాటలకు మరింత సిగ్గుపడింది జాహ్నవి.

★ ★ ★

జాహ్నవి-శ్రీరామ్‌ల పెళ్లి అనుకున్న నెల రోజుల లోపే జాంజాం అని జరిగిపోయింది. 'పెళ్లి బాధ్యత అయిపోయింది. ఇక ఫస్ట్ నైట్ పనే మిగిలి వుంది. ఆ కార్యక్రమం కాస్తా రేపే జరిపించేద్దాం బావగారూ' అని శ్రీరామ్ తండ్రి తన తండ్రితో అనటం వింది జాహ్నవి.

వెంటనే శ్రీరామ్‌కి ఏర్పాటు చేసిన రూమ్‌లోకి వెళ్లింది.

ఫ్రెండ్స్‌తో కార్డ్స్ ఆడుతూ కూర్చున్న శ్రీరామ్ జాహ్నవిని చూడగానే ''ఏంటి? అప్పుడే నన్ను వదిలి ఉండలేకపోతున్నావా? ఇలా వచ్చావ్'' అన్నాడు నవ్వుతూ.

''అదేం కాదు, మీతో మాట్లాడాలి'' అంది ప్రక్కనున్న అతని ఫ్రెండ్స్ వంక చూస్తూ.

''మీరు మాట్లాడుకోండిరా'' అంటూ ఫ్రెండ్సంతా బయటికి వెళ్లిపోయారు.

''ఏదో మాట్లాడాలని వచ్చి అలా సైలెంట్‌గా నిలబడిపోయారేంటి మిసెస్ శ్రీరాం'' అన్నాడు శ్రీరాం జాహ్నవిని చెయిర్‌లో కూర్చోబెడుతూ.

''నాకిష్టం లేదు''

''ఏంటి? నేను కార్డ్స్ ఆడడమా?''

''ఊహు..''

''మరింకేంటి నీకిష్టం లేనిది. కొంపదీసి నేను కాదు కదా, ఇప్పుడు ఏం చేసినా లాభం లేదమ్మాయి. ఇక ఈ జన్మకి ఎలాగోలా కష్టపడి నాతో ఎడ్జస్ట్ కావల్సిందే'' అన్నాడు.

''అబ్బా... మీరు ఏ మాటా సరిగ్గా వినరా'' అంది చిరుకోపంగా.

''వినేవాడినే, కానీ ఇప్పుడు ఆ వినే మూడ్ లేదు. ప్రస్తుతం మనకున్న మూడ్ ఇదే'' అన్నాడు ఆమె నుదుట ముద్దు పెట్టుకుంటూ.

''కానీ నాకా మూడ్ లేదే'' అంది భయం భయంగా అతడిని చూస్తూ తనన్న మాటకి అతడేమనుకుంటాడోనని.

పకపకా నవ్వాడు.

''ఎందుకా నవ్వు?''

''ఏంటి? ఇంట్లో ఫస్ట్‌నైట్ ప్రిపరేషన్స్ జరుగుతున్నాయా'' అన్నాడు.

''ఊఁ... కానీ మీకెలా తెలుసు''

''నువ్వు కంగారుగా ఇక్కడికి పరిగెత్తుకుంటూ వచ్చినప్పుడే అనుకున్నా, అలాంటి విషయమే ఉండి ఉంటుందని, ఏంటి ఫస్ట్‌నైట్ చేసుకోవడం ఇష్టం లేదా?''

"ఊ"

"వంట చెయ్యటం రానట్టు, బట్టలు ఉతకటం రానట్టు ఫస్ట్‌నైట్ చెయ్యటం కూడా రాదా? భయమేమీ వద్దు, ఇది కూడా నేనే నేర్పిస్తాను" అన్నాడు నవ్వుతూ.

"వద్దు"

"ఏంటి వద్దు, నేను నేర్పొద్దా, అది నేర్పేవాళ్లు ఎవరన్నా ఉన్నారా?" అన్నాడు.

"నేను సీరియస్‌గా మాట్లాడుతుంటే మీరేంటి జోక్స్ వేస్తారు"

"ఒకే చెప్పు వింటా" బుద్ధిగా ఆమె కాళ్ల దగ్గర కూర్చుని ఆమె ఒళ్లో తలపెట్టాడు.

"అది కాదండి"

"ఏది కాదండి, ముందు మీరు ఆ... అండీ గిండీ మానేసి శ్రీరామ్ అని పిలవండి" అన్నాడు.

## అది నిజం కాదు

**తన బాయ్‌ఫ్రెండ్ కెల్లీ దార్జీతో అభిప్రాయభేదాలొచ్చాయంటూ పత్రికల్లో వస్తున్న వార్తల్లో నిజం లేదంటోంది లారాదత్తా. ఇదిలా ఉండగా బిగ్‌బి తనయుడు అభిషేక్‌తో చెట్టాపట్టాలేసుకు తిరుగుతున్న లారాదత్తాని ఈ విషయమై అడిగితే మా ఇద్దరి మధ్య మీరనుకుంటున్న సంబంధం ఏమీ లేదంటోంది. మొన్నమొన్నటివరకూ అక్షయ్‌తో ప్రేమాయణం సాగించినట్టు ఆరోపణలు వచ్చాయి. జైసల్మార్‌లో అభిషేక్‌తో కలిసి షూటింగ్‌లో ఉన్న లారాదత్తా అక్షయ్, అభిషేక్‌లు మంచి రొమాన్స్ ఉన్న నటులంటూ కితాబులిస్తోంది. అయితే వీరితో తిరగడం కేవలం ప్రొఫెషనల్ మాత్రమే అంటోంది.**

"మనం ఫస్ట్‌నైట్ ఇప్పుడు చేసుకోవద్దు"

"మరెప్పుడు"

"మన ఇద్దరికీ ఒకేసారి కావాలనిపించినప్పుడు"

"నాకిప్పుడు కావాలనుంది, నువ్వు కూడా కావాలనుకోరాదు. ఓ పని అయిపోతుంది" అన్నాడు గారంగా.

"ఛీ... మేమిద్దరం ఈ రాత్రికి ఒకటవుతున్నాం అని మన బంధువుల్లో, ఫ్రెండ్స్‌లో టాం టాం చేసుకుని మరీ మనం గదిలోకి దూరాలా?"

తలెత్తి జాహ్నవి వంక చూసాడు శ్రీరాం.

"నాకు తెలుసు, మీకు నేనిలా మాట్లాడడం నచ్చలేదని. కానీ మీరే అన్నారుగా నీకేం కావాలో అది నా దగ్గర నిస్సంకోచంగా అడుగు లేదా తీసుకోమని. అందుకే ధైర్యంగా నా ఫీలింగ్స్ మీ ముందు బయటపెడుతున్నాను" అంది.

"ఇంకా.." అన్నాడు.

"మనల్ని గదిలోకి పంపి అందరూ ఎవరి పనుల్లో వాళ్లు ఉంటారనుకుంటున్నారా? ఊహూ.. పెద్ద వాళ్ల దగ్గర్నుండి వయసులో ఉన్న వాళ్ల దాకా మన ఇద్దరి గురించే ఆలోచిస్తూ ఉంటారు ఇప్పుడు వాళ్లు ఏం చేస్తున్నారో, ఎలా ఉన్నారో అని. నాకు ఆ పరిస్థితి ఊహిస్తేనే చిరాగ్గా ఉంది. ఫస్ట్‌నైట్ అన్నది మన ఇద్దరికే సంబంధించినది. దానికి ఇంతమంది మనల్ని ప్రోత్సహించనవసరం లేదని నా ఉద్దేశం. దీనికి మీరేమంటారు" అంది.



"చూడు జానీ అని ఇలా పిలవొచ్చా" అన్నాడు.

"ఊ..." అంది.

"అది ఒక ఆచారం, కాబట్టి అలా పదిమంది పెద్దలు కలిసి పెళ్లిచేసి ఎలా ఇద్దరికి ఒక బంధం వేసారో అలాగే ఆ పదిమంది పెద్దలే ఆ ఇద్దరు దంపతులని గదిలోకి పంపి ఒకటి చెయ్యాలని చూస్తారు. నీకది ఎబ్బెట్టుగా తోస్తే ఆ పద్ధతిని మనం ఫాలో అవొద్దు" అన్నాడు.

"సంతోషంగానే అంటున్నారు కదా" అంది.

"సంతోషంగా ఎలా అంటానే, ఫస్ట్‌నైట్ మిస్సయిపోయాననే బాధ చాలా వుంది నాకు" అన్నాడు.

"పదిమందిలో వద్దన్నాను కానీ అసలు ఫస్ట్‌నైట్ వద్దనలేదుగా" అంది.

"అయితే సీక్రెట్‌గా చేసుకుందామా, ఇంట్లో ఎవరికీ తెలియకుండా" అన్నాడు.

"అబ్బా... ఆశ ఇప్పుడు కాదు"

"మరెప్పుడు" అన్నాడు

"ఎప్పుడంటే మన ఇద్దరిలో ఎవరు ఎక్కువ నిగ్రహంగా ఉంటే అప్పుడు నిగ్రహంగా వున్నవారు అడిగినప్పుడు" అంది.

"నేను ఆంజనేయస్వామి భక్తుడిని. నిగ్రహం విషయంలో నాకే నీకన్నా ఎక్కువ మార్కులు"

"నిజమా! ఆరు నెలలు ఆగాలి. ఆగగలరా?"

"చూస్తావుగా?" అన్నాడు.

★ ★ ★

భర్తతో జాహ్నవి కొత్తకాపురానికి వచ్చింది.

"వంట ఎలా ఉంది?"

"బాగుంది"

"రూమ్స్ అన్నీ బాగా సర్దానా?"

"చాలా బాగా సర్దావ్"

"మరి నేను బాగా రెడీ అయ్యానా?"

"అద్భుతంగా రెడీ అయ్యావు" అని "నాకు నిద్రొస్తుంది. లైట్ తీసెయ్" అన్నాడు.

"టైమ్ తొమ్మిదిన్నరేగా అయింది, అప్పుడే నిద్రా" అంది.

"మరేం చేద్దాం?"

"కాసేపు కబుర్లు చెప్పవచ్చు కదా"

"చూడు! బాగా ముసలి దంపతులయితే ఏ మనవళ్లకో మనవరాళ్లకో కథలు చెబుతూ వుంటారు. మధ్య వయసు వాళ్లు పిల్లల పెళ్లిళ్లు ఎలా చెయ్యాలి, ఏం చదివించాలి అని ఆలోచన చేస్తారు. మనలా కొత్తగా పెళ్లయిన వాళ్లు ఈ టైమ్‌కి ఏం చేస్తారో తెలుసా?" అన్నాడు.

"తెలుసు కదా, మనమిద్దరం ఒక పందెంలో ఉన్నాం. అనవసరంగా నీతో కబుర్లు చెపుతూ అనుకోకుండా టెంప్ట్ అయ్యానంటే ఇంకేమన్నా ఉందా అవతల పెద్దమనిషి ఆంజనేయుడిగారి ప్రిస్టేజ్

పోదూ? గుడ్‌నైట్'' అంటూ కళ్లు మూసుకు న్నాడు.

★ ★ ★

టైమ్ పదయింది. శ్రీరామ్ ఇంకా రాలేదేంటి అని భర్త కోసం ఎదురుచూడసాగింది జాహ్నవి.

కాలింగ్ బెల్ మోగగానే పరిగెత్తుకుంటూ వెళ్లి డోర్ తీసింది.

''ఏంటింత లేట్, కాస్త ఫోన్ చెయ్యొచ్చు కదా'' అంటూ తూలుతున్న భర్తని చూసి ''డ్రింక్ చేసారా'' అంది.

''ఫ్రెండ్ బలవంతం చేస్తేను తాగాను''

''సరే రండి భోజనం చేద్దాం''

''వద్దు''

''ఏం భోజనం కూడా తినిపించాడా మీ ఫ్రెండ్'' కోపంగా అంది.

''అది కాదు జానీ''

''నాకేం చెప్పకండి. పెళ్లిచూపులప్పుడు మీరు తాగుతారా అని నేనడిగితే తాగుతాను గానీ పచ్చి తాగుబోతుని కాదు అన్నారు. ఇప్పుడు అచ్చం పచ్చి తాగుబోతులా తాగొచ్చారు'' ఏడుస్తూ గది లోకి వెళ్లింది.

''నా మాట విను జానీ, నేను తాగాలని తాగ లేదు. మా ఫ్రెండ్ తండ్రి కాబోతున్నాడు. అందుకే వాడు పార్టీ ఇచ్చాడు. ఎంత వద్దన్నా వదల్లేదు. నీకో విషయం తెలుసా వాడి పెళ్లి మన పెళ్లప్పుడే అయింది. పెళ్లయిన మూడు నెలలకే వాడు తండ్ర వుతున్నాడు. నాకేమో ఇంకా ఫస్ట్‌నైట్ అవలేదు. నువ్వెప్పుడు చెబుతావురా గుడ్‌న్యూస్ అని అందరూ అడుగుతూంటే వాళ్లందర్నీ తప్పించుకో వటం కోసం ఫుల్‌గా తాగేసా, సారీ జానీ సారీ'' అంటూ ఆమెని బతిమిలాడసాగాడు.

''నన్ను ముట్టుకోకండి'' అరుస్తూ వేరే గది లోకి వెళ్లి కూర్చుండిపోయింది.

చాలాసేపు తలుపులు బాది అలాగే నేలమీదే నిద్రపోయాడు శ్రీరామ్.

ఉదయం లేచి జాహ్నవితో మాట్లాడడానికి ప్రయత్నిస్తే అందుకామె అవకాశం ఇవ్వలేదు. ఏమీ తినకుండానే ఆఫీసుకి వెళ్లిపోయాడు.

శ్రీరామ్ బయటికి వెళ్లగానే గబ గబా ఇల్లంతా నీట్‌గా సర్దేసింది. పక్క దుప్పట్లు మార్చి కొత్తవి వేసింది. బెడ్ రూమ్ అంతా నీట్‌గా అమర్చింది.

నవ్వుతూ ఉన్న భర్త ఫొటోని చూసి సాయంత్రం రా నీ పని చెప్తా అని కోపంగా అంది.

పనమ్మాయిని ఇంట్లో ఉండమని బయటికి వెళ్లింది. అప్పుడే శ్రీరామ్ ఇంటికి ఫోన్ చేసాడు.

''అమ్మగారు బయటికి వెళ్లా రండి'' చెప్పింది పనమ్మాయి.

''ఎక్కడికెళ్లిందో చెప్పిందా'' అడిగాడు శ్రీరామ్.

''చెప్పలేదండి. ఆటో వాడితో రైల్వే స్టేషన్‌కి వెళ్లాలి వస్తావా అనటం వినపడిందండి'' అంది.

కొంపదీసి రాత్రి తాగానని ఊరు వెళ్లిపోతుందా ఏంటి? అనుకుని హడావిడిగా రైల్వేస్టేషన్‌కి పరిగె త్తాడు శ్రీరాం.

ఇప్పుడే ట్రైన్ వెళ్లిపోయిందండీ అన్నాడు ఎంక్వ యిరీలో అతను.

ఓ... షిట్ అనుకుని బాధగా ఇంటికి బయలు దేరాడు.

ఇంటికి తాళం వేసుంది.

పక్క ఇంటి బాబు శ్రీరాంని చూడగానే ''మామా అక్క నీకు కీస్ ఇమ్మంది'' అని ఇచ్చి వెళ్లిపోయాడు.

ఉసూరుమంటూ తాళం తీసాడు శ్రీరాం.

ఒక్కసారిగా సాంబ్రాణి ధూపం అతన్ని ఉక్కి రిబిక్కిరి చేసింది. ఆశ్చర్యంగా లోపలికి చూసాడు.

బెడ్‌రూం అంతా సాంబ్రాణి ధూపంతో నిండి పోయింది. మంచం నిండా మల్లెలు పరుచుకు న్నాయి లవ్ సింబల్లో. మంచం పక్కనే రకరకాల స్వీట్లు పెట్టి ఉన్నాయి.

శ్రీరాంకి కాస్త కళ్లు తిరిగినట్టనిపించి మంచం మీద కూర్చోబోయాడు.

''అక్కడ కూర్చోకండి'' అన్న జాహ్నవి కంఠానికి 'ఎక్కడుందా' అని రూమంతా చూసాడు. కర్టెన్ పక్కన దాక్కున్న భార్యని చూసి ''ఏంటిదంతా?'' అన్నాడు.

''మరో మూడు నెలల్లో మీ ఫ్రెండ్స్‌కి మీరు పార్టీ ఇవ్వడానికి ప్రిపరేషన్స్'' అంది.

''సారీ జానీ, ఇంకెప్పుడూ తాగను'' అన బోయి ఆమె మాటలు అర్థమయి ''అంటే ఈవేళ మన ఫస్ట్‌నైట్'' అన్నాడు.

''ఫస్ట్‌నైట్‌కి ఇలాంటి డెకరేషనే చేస్తారను కుంటా'' అంది. ''అవును కదా! మరి పనమ్మాయి నువ్వు స్టేషన్‌కి వెళ్లావని చెప్పిందే'' అన్నాడు.

''వదిలి వెళ్లిపోయానేమోనని స్టేషనంతా వెది కారా, పూల మార్కెట్ వుంది రైల్వేస్టేషన్ పక్క నేగా'' అంది.

''వండర్‌ఫుల్‌గా డెకరేట్ చేసావు జానీ. నీకి లాంటి టేస్ట్ ఉంటుందని తెలిస్తే ఇంతకు ముందే తాగి వచ్చేవాడినిగా'' అన్నాడు.

''ఇప్పుడు మాటలతోనే ఈ డెకరేషన్‌ని వేస్ట్ చేస్తారా?'' అంది.

''అదెలా కుదురుతుంది, నువ్వెంత కష్టపడి ఎరేంజ్ చేసావు. దాన్ని నేను యూస్ చేసుకో వద్దా'' అని.

గబగబా ఫ్రెండ్‌కి ఫోన్ చేసాడు.

''ఎవరికి ఫోన్?'' అంది.

''మా ఫ్రెండ్‌కి మరో వారం దాకా ఆఫీసుకి రానని చేసా''

''అప్పటి దాకా వెళ్లరా, ఎందుకు?''

''ఎందుకేంటి? ఈ మూడు నెలలు మిస్స యింది పొందొద్దా'' అన్నాడు

''ఏమయింది సార్ తమరి నిగ్రహం'' భర్త గుండెల మీద గుద్దుతూ అంది జాహ్నవి.

''అది పదిలంగా ఆంజనేయుడి దగ్గర ఉంది మేడమ్. నా నిగ్రహం సంగతి సరే తమరి నిగ్రహం ఎటెళ్లిపోయింది. ఆరు నెలల దాకా ఫస్ట్‌నైట్ లేదు అన్నావు. మరి మూడు నెలలకే నా ఒడిలో చేరిపో యావే'' అన్నాడు శ్రీరాం.

''పాపం నేను దగ్గర కావటం లేదని నా భర్త తాగుబోతయిపోతున్నాడే అని నేను నా నిగ్రహాన్ని కాస్త సడలించాను''

''అయితే నా తాగుబోతు సూత్రం సక్సెస్ అయిందన్నమాట'' అన్నాడు నవ్వుతూ.

''తాగుబోతు సూత్రమేమిటి?'' అంది ఆశ్చ ర్యంగా. ''అంటే అలా తాగి వచ్చి, నా మీద నీకు జాలి వచ్చేలా చేసి ఇలా నీ అంతట నువ్వే శోభనా నికి ఏర్పాటు చేసేలా చేసా. ఎలా ఉంది మన ప్లాన్''

''ఏంటి అదంతా యాక్షనా? చూడండి ఏం చేస్తానో'' అంటూ లేవబోయింది.

''ఓ... ఓ... స్టాప్ స్టాప్. అటు చూడు'' అంటూ అద్దంవైపు చూపాడు.

''ఛీ పోడు'' అంటూ అతని మీద ఉన్న దుప్పటి ఒంటి మీద చుట్టేసు కుంది సిగ్గుపడుతూ.

''చూడు నీకు వంట చెయ్యడం దగ్గరనుంచి ఫస్ట్‌నైట్ ఏర్పాటు చెయ్యడం దాకా అన్నీ నేర్పించాను చూశావా! నీ హజ్‌బెండ్ ఎంత గ్రేటో'' అన్నాడు దుప్పట్లోకి దూరుతూ.

''చాలా గ్రేట్, ఎదుటి వారిని బుట్టలో పడెయ్యడంలో'' అని అతని మీద వాలిపోయింది సిగ్గుపడుతూ జాహ్నవి.

☆

